www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 3 అక్టోబర్ 2023
5
వైఎస్ఆర్





6లో

గాంధీ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి : కలెక్టర్

నేరాలకు పాల్పడితే స్వేచ్ఛ కోల్పోవాల్సి వస్తుంది

ప్రజాశక్తి - కడప

నేరాలకు పాల్పడితే స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని కోల్పోవాల్సి వస్తుందని, ఎవరితోనూ ద్వేషం పెంచుకోవద్దని, చిన్న చిన్న పనులు నేర్చుకుంటూ ఖైదీలందరూ త్వరగా మార్పు చెందాలని, కులమతాలకు అతీతంగా మానవత్వాన్ని పెంపొందించుకొని, జైలు నిబంధనలను పాటిస్తూ నిబద్ధతతో శిక్షను పూర్తి చేసుకొని విడుదలై మీ కుటుంబాలకు అండగా నిలవాలని విజయరామరాజు ఖైదీలకు సూచించారు. సోమవారం కడప కేంద్రాకారంలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎం.ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను, ఖైదీల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ గాంధీ జయంతి ప్రాముఖ్యతను తెలియజేశారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి రోజునే ఖైదీల దినోత్సవం కూడా జరుపుకుంటారు అని అన్నారు. గాంధీ జయంతి విశిష్టతలు నేటి భావితరాలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. సహనం, సత్యం అనే మార్గాన్ని అనుసరిస్తే కష్టతరమైన పోరాటాల్లో విజయం సాధించవచ్చుని నిరూపించిన వ్యక్తి మహాత్మగాంధీ అని తెలిపారు. అనంతరం మానసిక వ్యాధిగ్రస్తులైన ఖైదీలతో మాట్లాడారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారిని సంప్రదించవచ్చని అన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద, ట్రైనీ కలెక్టర్లు, జైలు అధికారులు, ఖైదీలు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలు నేటికీ ఆదర్శమే

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్



ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

గాంధీజీ మరణించి 55 సంవత్సరాలు గడిచినా, ఇప్పటికీ ఆయన ఆశయాలు ఆదర్శప్రాయమని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం. వి. రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఐటిఐ సర్కిల్లో గాంధీ పార్క్ ఎదురుగా గాంధీ జయంతి సందర్భంగా పెద్ద చెప్పలి హై స్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు ఆర్ శ్రీనివాసుల రెడ్డి తయారుచేసిన 'గాంధీ జీవిత ఘట్టాలపై' జన విజ్ఞాన వేదిక, సైన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడారు. గాంధీజీ ప్రజల్ని సమీకరించి అహింసా పద్ధతుల్లో స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. ఆయన ప్రవచించిన సత్యాగ్రహం, గ్రామ స్వరాజ్యం నేటికీ ఆచరణీయ ఆదర్శాలని అన్నారు. జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సమాజం ఇప్పటికీ అసమ సమాజమని, సంస్థాగత మార్పులు అవసరమని అన్నారు. గాంధీ లాంటి వ్యక్తి ఈ నేల పై శరీరంతో రక్తమాంసాలతో జీవించి ఉన్నాడంటే భవిష్యత్తు తరాలు నమ్మవని పేర్కొన్నారు. ఎగ్జిబిషన్ ను టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ ఛార్జి ఆర్. మాధవి, సాయిబాబా, పవన్, భాష్యం, కెఎస్ఆర్ఆర్ఎం విద్యా సంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు, నగరంలోని కాలేజీల లెక్చరర్లు, ఎన్‌సిసి కేడె ట్లు పౌరులు సందర్శించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ హేమలత, జన విజ్ఞాన వేదిక నేతలు డాక్టర్ సి. ఓబుల్ రెడ్డి, శివరాం, కిరణ్ కుమార్, ప్రొ. వెంకట్రామిరెడ్డి, కుమారస్వామి, షామీర్ బాషా, మహేష్, కిరణ్, సుబ్బానాయుడు, సుబ్బరాయుడు, భరత్, గోపి జయవర్ధన్, నాయక్, గోవిందు పాల్గొన్నారు.

డాక్టర్ విభాగం నగర అధ్యక్షులుగా సతీష్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సతీష్‌కుమార్‌రెడ్డి

వైసిపి డాక్టర్ విభాగం నగర అధ్యక్షులుగా డాక్టర్ పి.సతీష్ కుమార్‌రెడ్డిని నియమించారు. సోమవారం కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నగర అధ్యక్షులుగా నియమించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శివ నాయక్, డాక్టర్ వారణాసి ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

అవినీతి సొమ్మును జమ చేయాలి

కడప : ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అవినీతి ద్వారా సంపాదించిన సొమ్మును ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని వైసిపి ఎస్‌సి విభాగం జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ కూడలిలో పోస్టు కార్డు ఉద్యమం ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆర్. చెన్నయ్య, ఎం. సుబ్బారెడ్డి, కే. బాబు, డివిజన్ ఇంచార్జ్ లు బండి ప్రసాద్, మేసా ప్రసాద్, వీరారెడ్డి, ఆర్ వి రమణ, కే. రాజశేఖర్ రెడ్డి, ఏ. బాలకృష్ణారెడ్డి, త్యాగరాజు, పార్టీ నాయకులు మునిశేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, జాషువా, షఫీ ఉల్లా, మనోజ్, విజయ కుమారి పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం


కడప : రక్తదానం ప్రాణదానంతో సమానమని, ముఖ్యంగా యువత ముందుకు వచ్చి విరివిగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని స్టెప్ సిఇఒ సి. సాయి గ్రేస్, శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. వీర సుదర్శన్ రెడ్డి, ఐఆర్‌సిఎస్ స్పెషల్ ఆఫీసర్ జి. శివ శంకర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా యువజన సర్వీసుల శాఖ (స్టెప్), మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఐఆర్‌సిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సహకారంతో బాలాజీ నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో జాతిపిత మహాత్మా జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మానవతా కడప నగరం ప్రెసిడెంట్ పి.సుబ్బరాయుడు, కళాశాల వైస్ చైర్మన్లు ప్రకాష్ అంబవరం, ప్రదీప్ అంబవరం రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై నాగేంద్ర,స్టెప్ మేనేజర్ వి.వి. సుబ్బారాయుడు, సిబ్బంది టి. నాగయ్య జి.వి. సుబ్బారావు, . అబ్బాసు ఆలి, డిఎంహెచ్ఒ డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భాస్కర్, బ్యాంక్ సీనియర్ మేనేజర్ పి.వి. రమేష్ పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఉంటాం : కమిషనర్

కడప అర్బన్ : కార్పొరేషన్ కార్యాలయంలో పనిచేస్తున్న, ఆప్కాస్ కార్మికులకు అండగా ఉంటామని కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ పేర్కొన్నారు. సోమవారం ఆప్కాసులో పనిచేస్తూ మృతి చెందిన కార్మిక కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. 8 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున చెక్కును అందజేశారు. డిప్యూటీ సీఎం, మేయర్, కార్పొరేషన్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎపిమున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) నాయకులు సుంకర రవి, కంచూపాటీ తీరుపాల్, వడ్లపల్లీ శ్రీధర్ బాబు, ఇత్తడి ప్రకాష్ పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడుకు సంఘీభావం తెలిపిన వికాస్ హరి

ప్రజాశక్తి - కడప



అచ్చెన్నాయుడుకు సంఘీభావం తెల్పుతున్న వికాస్ హరి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పైన అక్రమ కేసులు పెట్టిన ందుకు గాంధీ జయంతి రోజున నారా చంద్రబాబు, నారా భువనేశ్వరమ్మ ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టిన సందర్భంగా వారికి సంఘీభావంగా మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు సోమవారం చేపట్టిన సత్యమేవ జయతే నిరాహార దీక్షలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ సంఘీ భావం తెలిపారు. నిరాహార దీక్షలో పాల్గొని మద్దతు ఇచ్చారు.

ఆర్థిక భూ సమస్యలు పరిష్కరించాలని

డిసెంబర్ 4న చలో ఢిల్లీ

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి- కడప అర్బన్



సంతకాల సేకరణ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు

సామాజిక హక్కులు, ఆర్థిక భూమి సమస్యలు 21 డిమాండ్ల పరిష్కారం కోసం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కోటి సంతకాలతో విజ్ఞాపన పత్రం ఇవ్వడంలో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రం జ్యోతిరావు పూలే సర్కిల్లో సంతకాల సేకరణను ప్రజా సంఘాల నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపోరాట సాధన కమిటీ జిల్లా కన్వీనర్ బి.నారాయణ, రాయలసీమ మాల మహానాడు హ్యూమన్ రైట్ జిల్లా కన్వీనర్ జె,వి రమణ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఫోరం నాయకులు అలీ ఖాన్ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ దళితులపై దాడులు, అత్యాచారాలు, మానభంగాలు జరుగుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. మణిపూర్ లో మనువాదుల చేతుల్లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేయటం యావత్ భారతదేశాన్ని తలదించుకునేలా చేసిందని తెలిపారు. ఇంత జరిగినా మతోన్మాద ప్రధానమంత్రి మోడీ పల్లెత్తు మాట మాట్లాడకపోవడం బాధాకరమని చెప్పారు. దాడులు చేసిన వారికి రక్షణ కల్పించడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్ ప్లాన్ చట్టాన్ని రద్దు చేసిందని రిజర్వేషన్లను అమలు జరపకుండా అనేక ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. మనువాద భావజాలాన్ని అమలు జరిపి లౌకిక రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతుందని ఆరోపించారు. దళితుల హక్కులను పాలక పక్షాలు హరించి వేస్తున్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా దళితులకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.శివకుమార్, వి. అన్వేష్ మాట్లాడుతూ దళిత హక్కులు సామాజిక ఆర్థిక భూమి సమస్యల పరిష్కారం కోసంతో పాటు 21 డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ ఉద్యమం చేపడుతున్నాయని చెప్పారు. జిల్లా కేంద్రంలో ప్రారంభించిన సంతకాల సేకరణ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో కొనసాగించి రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి రాష్ట్రపతి కి అందజేయను ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఐ.యన్. సుబ్బమ్మ, బిసి మహాసభ జిల్లా నాయకులు అవ్వారు మల్లికార్జున, బిఎస్‌పి జిల్లా నాయకులు గుర్రప్ప, హేతువాద సంఘం జిల్లా కార్యదర్శి సి.ఆర్.వి ప్రసాద్, ఎరుకుల హక్కుల పోరాట సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, రిపబ్లిక్ పార్టీ నాయకులు నర్సింహులు, ఆర్ఎస్‌పి సుబ్బరాయుడు, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు జైవర్ధన్, జై భారత్ జై. స్వరాజ్యం పార్టీ నాయకులు సంగటి మనోహర్, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్, జిల్లా కమిటీ సభ్యులు పాపిరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి, మనోహర్, నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, శ్రామిక మహిళ సంఘం నాయకురాలు రాజమణి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, ఐఓసీ కార్మిక సంఘం నాయ కులు వీరారెడ్డి, శ్రీనివాసులు, హైకోర్టు అడ్వకేట్ అమీన్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ నాయకులు నారాయణరెడ్డి, లోక్ సత్తా పార్టీ దేవర కృష్ణ, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మాజీ జిల్లా కార్యదర్శి జితేంద్ర పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్

ప్రజాశక్తి -బద్వేలు



గాంధీ, లాల్‌బహుదూర్‌శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా యువతీ, యువకులు మహనీయుల స్ఫూర్తితో ఉద్యమించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం స్థానిక సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు నిరుద్యోగ యువతీ, యువకులకు అనేక వాగ్దానాలు ఇచ్చాయని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. దేశంలో, రాష్ట్రంలో రోజురోజుకూ నిరుద్యోగ,యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో జీవితంపై నైర్యాశాన్ని పెంచుకుంటున్నారన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందన్నారు. పాలకులు దేశంలో ఆదాని అంబానీలకు పరిశ్రమలను తాకట్టు పెడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధి లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ప్రధానంగా విభజన హామీలలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, హామీని ఉల్లంఘించారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు వంటివి పూర్తి చేయలేదని పేర్కొన్నారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాదిమంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు కానీ కేంద్ర ప్రభుత్వం కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ పైన నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తుందన్నారు. రాష్ట్రంలో ముగ్గురు ముఖ్య మంత్రులు కడప ఉక్కు పరిశ్రమ కోసం మూడు శిలాఫలకాలు ఏర్పాటు చేశారని, అయితే ఉక్కు పరిశ్రమను పూర్తి చేయలేదని వాపోయారు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం లేదన్నారు. గాంధీజీ కలలు కన్న కలలకు నేడు బిజెపి పాలన పూర్తి విరుద్ధమన్నారు. దేశంలో రాష్ట్రంలో రోజురోజుకూ మహిళల పైన విద్యార్థులకు రక్షణ కరువైందన్నారు. మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలలో మహిళ పైన జరిగిన హత్యాచారాలు ఇటీవల చిత్తూరు జిల్లాలో భవ్య శ్రీ పైన జరిగిన హత్యాచారమే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె.మస్తాన్ షరీఫ్, గంగనపల్లి నాగార్జున, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ఇమ్మానియేలు, సహాయ కార్యదర్శులు బాల గురవయ్య, సురేష్, ట్రెజరర్ పి.సురేంద్ర , పట్టణ నాయకులు వంశీ, రవి, నాగరాజు పాల్గొన్నారు.

రఘురామిరెడ్డికి డిపాజిట్ కూడా దక్కదు : డిఎల్

ప్రజాశక్తి -ఖాజీపేట



విలేకర్లతో మాట్లాడుతున్న డి.ఎల్. రవీంద్రారెడ్డి

మైదుకూరు నియోజకవర్గం అభివృద్ధి జరిగిందంటే అది తన ఆయంలోనే మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి అన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే రఘురామి రెడ్డి అవినీతికి పాల్పడుతున్నాడే తప్ప అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోవడం లేదని డిఎల్ ఘాటుగా వ్యాఖ్యానించారు. సోమవారం మాజీ మంత్రి డిఎల్ తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధి తన హయంలోనే జరిగిందని, ఈ విషయం ప్రలందరికీ తెలుసునని చెప్పారు. తాను వైసిపికి రాజీనామా చేయలేదని, తనను, రఘురామకృష్ణంరాజును తీసేయలేదని, కారణాలు ఏవో తమకు తెలియవని డిఎల్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును తాను కలిశానని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తెలివి తక్కువతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తాను ఏ పార్టీలో చేరలేదన్నారు. ఎవరిని కలవాల్సిన అవసరం లేదని, దిగజారుడు రాజకీయాలు తాను చేయనని, పార్టీలోకి ఎవరైనా ఆహ్వానిస్తే ఆలోచించి నిర్ణయం తీసుకుంటాను తప్ప ఎవరిని సంప్రదించాల్సిన అవసరం తనకు రాలేదని స్పష్టం చేశారు. తాను మధ్య తరగతి కుటుంబానికి చెందిన వ్యక్తినని గర్వంగా చెప్పగలుగుతానని, మైదుకూరు అభివృద్ధి తానే చేశానని వివరించారు. ఎమ్మెల్యే రఘురాం రెడ్డికి అవినీతి తప్ప అభివృద్ధి ఎక్కడ చేయలేదని, మోసాలకు పాల్పడుతున్న ఇటువంటి వ్యక్తిని ఉరితీయాలి అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ అన్యాయం జరిగినా తన దృష్టికి వస్తే ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని అన్నారు. ఇప్పటివరకు నాలుగు సార్లు గాలికి గెలిచావని ఎమ్మెల్యే రఘురాం రెడ్డి పై తీవ్రంగా విమర్శించారు. సుధాకర్ యాదవ్, రఘురామిరెడ్డిలు తనకు శత్రువులు ఏం కాదని డీఎల్ అన్నారు. దమ్ము ధైర్యం ఉంటే ఈసారి జరిగే ఎన్నికల్లో గెలవాలని సవాల్ విసిరారు. మైదుకూరులో స్థలం కొని నిర్మాణం చేపట్టి ప్రొద్దుటూరు రిజిష్టర్ కార్యాలయంలో ఎలా ఆస్తులు రిజిస్టర్ చేయించుకుంటావని, దీనిపై ప్రజలకు సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. నియోజకవర్గంలో మండలానికి ఒక బ్రోకర్ ను నియమించుకొని దందాలు సాగిస్తున్నారని ఆరోపించారు. ఆర్‌బికెల గురించి గొప్పగా చెప్పే ప్రభుత్వం గుత్తే దారులకు ఎందుకు బిల్లులు చెల్లించలేదు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. చంద్రబాబు నాయుడు నీతిపరుడని గవర్నర్ అనుమతి లేకుండా అరెస్టు చేయడం అన్యాయమని ఆయన ఎటువంటి తప్పు చేయలేదని అన్నారు. యువతకు రాని ఆలోచనలు కూడా తనకు వస్తుంటాయని అన్నారు. చంద్ర బాబు నాయుడు ఎటువంటి తప్పు చేయడని ఫైబర్ నెట్‌లో కూడా ఇటువంటి అక్రమాలు చోటు చేసుకోలేదని అన్నారు. అవినీతితో సంపాదించిన డబ్బుతో కుమారులకు బెంగళూరు హైదరాబాదు విజయవాడ నగరాల్లో ఖరీదైన భవనాలు కొనుగోలు నిజం కాదా అని ప్రశ్నించారు. రఘురామి రెడ్డి పిచ్చి పట్టి వ్యవహరిస్తున్నారని అవినీతి చేష్టలు మితిమీరిపోయాయని విమర్శించారు. ప్రతి పనికి ఒక రేటును పెట్టుకొని దందాలు చేయడం నిజం కాదా అని అన్నారు.

ప్రవాసాంధ్రుల కుటుంబాలకు బీమా ఓ భరోసా

ప్రజాశక్తి - కడప



బీమా పత్రాలు అందజేస్తున్న ఇలియాస్

ప్రవాసాంధుల కుటుంబాలకు బీమా ఒక భరోసా అని ఎపిఎన్ఆర్‌టిఎస్ డైరెక్టర్ బి.హెచ్. ఇలియాస్ అన్నారు. సోమవారం బర్ దుబాయ్, కారమా ప్రాంతాల్లో ఉన్న ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన సుమారు 150 కుటుంబాలు ప్రవాసాంధ్ర భరోసా బీమా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భరోసా బీమా పత్రాలను ఆవిష్కరించారు. ప్రవాసాంధ్ర భరోసా భీమా గురించి అక్కడి ప్రజలకు వివరించారు. సామాజిక కార్యకర్త తడిపట్ల మోహన్ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఇలియాస్, రీజనల్ కో - ఆర్డినేటర్ ప్రసన్న సోమిరెడ్డి, యుఎఇ వైసిపి కన్వీనర్ సయ్యద్ అక్రమ్ ప్రతి రూముకు వెళ్లి ప్రవాసాంధ్ర భరోసా బీమా ఔన్నత్యాన్ని, ఆవశ్య కతను తెలియజేశారు. 3 సంవత్సరాల కాల పరిమితిలో కేవలం రూ. 550 చెల్లించి బీమా నమోదు చేసుకుంటే దురదృష్టం కొద్దీ ప్రమాదంలో మరణించినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా వారి కుటుంబ సభ్యులకు రూ. 10 లక్షలు బీమా వస్తుందని చెప్పారు. ఇంకా చాలా ఉపయోగాలున్నాయని చెప్పారు. కార్యక్రమంలో యుఎఇ వైసిపి నాయకులు రవి, కుమార్, ప్రేమ్, శేఖర్, నీలిమ, లక్ష్మి విజయ, ప్రముఖ సామాజిక సేవకులు జి. రెడ్డయ్య రెడ్డి, శ్రీనివాస చౌదరి, సయ్యద్ నాసర్, షేక్ అబ్దుల్లా, ఎస్. జహీర్. షర్ఫుద్దీన్, మేడిద శ్యామ్, విజయ్ కుమార్ రెడ్డి, యం. సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో ఎన్ఐఎ సోదాలు

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు



విలేకరులతో మాట్లాడుతున్న నాగమణి

ప్రొద్దుటూరులో సోమవారం కేంద్ర దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) సోదాలు నిర్వహించింది. 2020లో జరిగిన ఓ కేసుకు సంబంధించి విచారణ నిమిత్తం పట్టణంలోని ఓ విలేకరి (ప్రజాశక్తి కాదు) ఇంట్లో సోదాలు నిర్వహించింది. ఇంట్లో ఉన్న విప్లవ సాహిత్యానికి సంబంధించిన నాలుగు పుస్తకాలు, రూ.12.50 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరి భార్య నాగమణిని విచారించారు.

సమాజ సంక్షేమం గురించి మాట్లాడడం నేరమా

సమాజం బాగు గురించి ఆలోచించి సమాజ సంక్షేమం గురించి మాట్లాడడం నేరమా అని సోమవారం కేంద్ర దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) విచారణకు గురైన నాగమణి ప్రశ్నించారు. ఎన్ఐఎ తన గృహంలో సోదాలు నిర్వహించిన నేపథ్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు 2020లోని ఓ కేసుకు సంబంధించి ఎన్ఐఎ పోలీసులు తెల్లవారుజామున ఇంటి సభ్యులను భయభ్రాంతులక గురిచేస్తూ సర్చ్‌వారంట్‌తో తన ఇంట్లో సోదాలు నిర్వహించారన్నారు. ఇంటిలోని వృద్ధులను, పసిపిల్లలను భయానికి గురిచేశారన్నారు. కులనిర్మూలన, విరసం సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలతో పాటు ఇంట్లో ఉన్న రూ.12.50 లక్షల నగదును తీసుకెళ్లారన్నారు. తన అత్తకు వారి పుట్టింటివారు పసుపు కుంకుమ కింద ఇచ్చిన స్థలాన్ని అమ్మగా వచ్చిన నగదును తీసుకెళ్లారన్నారు. అనారోగ్యంతో ఉన్న అత్తమామ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం, కుటుంబ అవసరాల నిమిత్తం దాచి ఉంచిన నగదును తీసుకెళ్లారన్నారు. తాను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న విషయం వారికి తెలిపినా తన ఫోన్‌ను తీసుకెళ్లారన్నారు. తాము చట్టబద్ధంగా జీవిస్తున్నప్పటికీ చట్టవిరుద్ధంగా వ్యవహరించి ఇంటిలోని నగదును తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కష్టార్జితాన్ని కోర్టుకొచ్చి తీసుకోండి అని చెప్పడం ఏంటని ఆమె ప్రశ్నించారు. నంబర్‌ప్లేట్‌లేని వాహనాల్లో వారొచ్చినట్లు తెలిపారు. ఇంటి ఖర్చుల నిమిత్తం డబ్బులు దాచిపెట్టుకోవడం నేరమా అని ప్రశ్నించారు. విరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ 2018లోని ఓ కుట్రకేసులో 16 మందిని ఎలాంటి విచారణ లేకుండా జైల్లో ఉంచారన్నారు. చట్టవ్యతిరేకకార్యకలాపాల నిరోధకచట్టం తీసుకొచ్చి ఎలాంటి ఆధారాలు లేకపోయినప్పటికీ కేవలం ఆరోపణల మీదనే జైల్లో ఉంచుతున్నారన్నారు. సమాజంలో శ్మశాననిశ్శబ్దాన్ని తీసుకొచ్చేందుకు ఇలాంటి పరిస్థితిని సృష్టించారన్నారు. ప్రజాస్వామ్యరాజ్యంలో ఇలాంటివి చెల్లవన్నారు.

దోపిడీకి నిలువెత్తు నిదర్శనం జిపిఎస్ : ఎస్‌టియు

కడప అర్బన్ : సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులను నిలువునా దోపిడీ చేసేందుకే ప్రభుత్వం జిపిఎస్‌ను తెరపైకి తెచ్చిందని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.సాయిశ్రీనివాస్, హెచ్.తిమ్మన్న పేర్కొన్నారు. సోమవారం కడపలోని వివిఆర్ ఎస్‌టియు భవన్‌లో జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సిపిఎస్‌లో కనీసం ఉద్యోగ విరమణ పొందే సమయంలో ఉద్యోగులు పొదుపు చేసుకున్న సొమ్ములో కొంత మొత్తమైనా వెనక్కు వచ్చే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. ఇపుడు ప్రభుత్వం ఆమోదించిన జిపిఎస్‌లో ఆ వెసులుబాటు కూడా లేకుండా చేశారని వాపోయారు. ఉద్యోగుల ఖాతాలో పొదుపు చేసుకున్న పెద్ద మొత్తాలపై కన్నేసిన రాష్ట్రప్రభుత్వం వాటిని కాజేయాలనే దురుద్దేశంతోనే జిపిఎస్‌ను అమలు చేయాలని భావిస్తుందన్నారు.కేంద్రప్రభుత్వం చేతిలో రాష్ట్రప్రభుత్వం కీలుబొమ్మగా మారి, అప్పుల కోసం వారు గీసిన గీత దాటలేక, వారి అడుగులకు మడుగులొత్తుతూ, వారికి దాసోహమైపోయి మేకపోతు గాంభీర్యంతో పాలన వెళ్లదీస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, రాష్ట్ర నాయకులు బాలగంగిరెడ్డి, దాదాపీర్, ఇలియాస్ బాషా,జిల్లా ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, అన్నమయ్య జిల్లా ప్రధానకార్యదర్శి భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు సురేష్ బాబు, నరసింహారెడ్డి ,జయరామయ్య, రషీద్ ఖాన్, సంగ మేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, రాష్ట్ర కమిటీ కన్వీనర్లు రవిశంకర్ రెడ్డి,శంకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శివారెడ్డి, తిరుపతిరెడ్డి జిల్లా, మండల కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

చాపాడు తహశీల్దార్ సరెండర్

ప్రజాశక్తి - చాపాడు



మండల తహశీల్దార్‌గా పనిచేస్తున్న సుభానిని ప్రభుత్వానికి సరెండర్ చేస్తున్నట్లు కలెక్టర్ సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు. మండల పరిధిలోని కుచ్చు పాప గ్రామంలో సర్వే నెంబరు 33-1,2,3,4లోఉన్న 3.19ఎకరాల డికెటి భూమి నందిమండలం జయరామిరెడ్డి పై ఉండగా చింతకుంట చిన్న పుల్లారెడ్డికి ఎలాంటి ఆధారాలు లేకుండా మార్పు చేశారని విచారణలో గుర్తించారు. ప్రస్తుతం డిప్యూటీ తహశీల్దార్‌గా యామినికి ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం


- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి

ప్రజాశక్తి - కడప

మనం నివసి స్తున్న, మన చుట్టూ పక్క ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా అన్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జి శ్రీదేవి, అడిష నల్ సీనియర్ సివిల్ జడ్జి, డి ఎల్ఎస్ఎ సెక్రటరీ ఎం. ప్రదీప్ కుమార్ అన్నారు. సోమవారం డిఎల్ ఎస్ఎ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణాన్ని శుభ్రం చేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి. దీనబాబు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రసూన, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి భార్గవి, ఎక్సైజ్ కోర్టు జడ్జి హేమ స్రవంతి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టి.వెంకటకృష్ణ, బార్ ప్రెసిడెంట్ జీ.వి. రాఘవరెడ్డి, న్యాయవాదులు, ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసి డెంట్ భాస్కర్, కోర్టు మేనేజర్ గణపతి, సూపరిండెంట్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. **ఆర్ట్స్ కళాశాలలో..** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఆ కళాశాల ఎన్‌సిసి కేడెట్లచే పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్, ఎన్‌సిసి అధికారి డాక్టర్ లెఫ్టినెంట్ ఆర్, నీలయ్య గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు .కార్యక్రమంలో ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ మహేష్, కేడెట్లు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే దీక్ష

కడప అర్బన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు నగరంలోని జిల్లా గ్రంథాలయం పక్కన ఒకరోజు సత్యమేవ జయతే దీక్ష చేపట్టారు. సత్యమేవ జయతే దీక్షలో పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస రెడ్డి, కడప ఇన్‌ఛార్జి మాధవి రెడ్డి, జనసేన కడప ఇంచార్జ్ సుంకర శ్రీనివాసులు దీక్షలో పాల్గొన్నారు. సత్యమేవ దీక్షను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు టిడిపి నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఏకపక్షంగా పోలీసులు తమపైన దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం అంజాద్ బాషా వేసే పన్నాగాలు, ప్రభుత్వం చేసే వ్యతిరేక చర్యలకు ఇక్కడ ఎవరూ భయపడరని స్పష్టం చేశారు. దీక్ష విరమించమని పేర్కొన్నారు. సాయంత్రం వరకు చంద్రబాబు నాయుడు, నారా భువనేశ్వరికి మద్దతు ఇస్తామని తెలిపారు.



దీక్షలో టిడిపి నాయకులు

నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని ప్రకాష్ నగర్ కాలనీలో కురిసిన వర్షాలకు మిద్దె కూలిన విషయం తెలిసిందే. ఇల్లు కూలి నిరాశ్రయులైన అప్పిగాళ్ల కిట్టయ్య కుటుంబానికి స్థానిక కౌన్సిలర్ ప్రశాంత్ తనవంతు సహకారంగా బియ్యం ప్యాకెట్, నెల సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. సరుకులను మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, కమిషనర్ జగన్నాథ్ చేతులమీదుగా ఆ కుటుంబానికి అందించారు. ఇల్లు కోల్పోయి నష్టపోయిన కుటుంబానికి ప్రభుత్వం తరపున న్యాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ షాహిద్, మున్సిపల్ ఆర్వో గంగిరెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అవినీతి, అక్రమాలపై విచారించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం శ్రీ గండి వీరాంజనేయ స్వామి సన్నిధిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారించాలని టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. గండి వీరాంజనేయస్వామి దేవస్థానంలో అనేక అక్రమాలు, అవినీతి చోటు చేసుకుంటున్నాయని, భక్తులకు సౌకర్యాలను కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎంపిడిఒ స్థాయిగల అధికారిని ఇఒగా నియమించారన్నారు. ఇటీవల ఇక్కడ పనిచేసే అయిదుగురు రెగ్యులర్ ఉద్యోగులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తే, నెల రోజులకే వీరంతా మళ్లీ డిప్యూటేషన్‌పై ఇక్కడికి వచ్చారన్నారు. కార్యనిర్వాహణాధికారి తన విధులను నిర్వర్తించడంలో ఒక అధికారిగా కాకుండా, రాజకీయ నాయకుడిగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. దీనిపై దేవదాయశాఖ ముఖ్యకార్యదర్శికి కూడా ఫిర్యాదు పంపామన్నారు.


విత్తన విక్రయాలపై నిఘా ఏదీ..?

ప్రజాశక్తి - దువ్వూరు

ఇటీవల వర్షాలు కురవడంతో దువ్వూరు మండలంలో రైతులు విత్తన సాగుకు సిద్ధమవుతున్నారు. దీన్ని ఆసరా తీసుకొని ప్రయివేట్ విత్తన వ్యాపారస్తులు ఇష్టం వచ్చిన రీతిలో అనుమతి లేని విత్తనాలను విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. వీటిపై నిఘా లేకపోవడంతో ఇదే అదునుగా వ్యాపారస్తులు రైతులను దోచుకుంటున్నారనే ఆరోపనలున్నాయి. ఎక్కడైనా విత్తనాలు విక్రయించాలంటే వారికి విత్తనాల లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. విత్తనాలు విక్రయించిన రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలి. రైతులకు బిల్లులు ఇవ్వడం లేదు. లైసెన్సు ఉన్న పలువురు వ్యాపారస్తులు బ్రాండెడ్ కంపెనీలు విక్రయించాల్సి ఉంది. అలా కాకుండా కిలోల ప్రకారం లూజుగా విక్రయాలులు చేస్తున్నారు. దీనిపై వ్యవసాయ శాఖ పట్టించు కోవడం లేదనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు రైతు లకు నాణ్యమైన విత్తనాలు అందించేలా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

వైసిపి వైద్య విభాగం కడప నగర ఉపాధ్యకులుగా డాక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - ఖాజీపేట



వైసిపి వైద్య విభాగం కడప నగర ఉపాధ్యకులుగా ఖాజీపేట మండలం కోటం గురువాయపల్లెకు చెదిన డాక్టర్ ములపాకు పవన్ కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. ఆ మేరకు ఆయన సోమవారం మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్, ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, కడప మేయర్ సురేష్ బాబు, రాష్ట వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ అశోక్ కుమార్‌రెడ్డి, కడప వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ సతీష్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు కడప వైద్య విభాగం తరపున తనవంతు కృషి చేసి పేద ప్రజలకు సాయంగా నిలుస్తానని పవన్ కుమార్‌రెడ్డి తెలిపారు.

ఇసుక రీచ్ వద్ద ఉద్రిక్తత

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని ఇల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఇసుక రీచ్ వద్ద సోమవారం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఇల్లూరు గ్రామంలో ఇసుక క్వారీ నుంచి తవ్వకాలు జరప కూడదంటూ గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున క్వారీ వద్దకు నీటి బిందెలతో చేరుకున్నారు. క్వారీలోని ఇసుక తరలిం చడానికి జెపి కంపెనీ కొన్ని నెలల క్రితం ప్రభుత్వం అనుమతి ఇచ్చిన దానికంటే మూడు రెట్లు ఇసుకను తవ్వకాలు జరిపి తీసుకువెళ్లారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం గ్రామానికి తాగునీరు అందించే నీటి మోటర్లు ఉన్న ప్రదేశంలో ఇసుక తవ్వకాలు జరపడానికి జెపి కంపెనీ ప్రయత్నిస్తుందంటూ గ్రామస్తులు తెలిపారు. తాము ఇసుక తవ్వకాలను అడ్డుకుంటుంటే పోలీసులు పెద్ద సంఖ్యలో క్వారీ వద్దకు చేరుకొని ఇసుక తవ్వడానికి సహకరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ముద్దనూరు సిఐ నరేష్‌బాబు మాట్లాడుతూ క్వారీ యజమానులకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని, ఏదైనా సమస్య ఉంటే చట్ట ప్రకారం చూసుకోవాలని, ఇలా పనులు అడ్డగించరాదని తెలిపారు. గ్రామస్తులు ఇసుక క్వారీకి వ్యతిరేకంగా కోర్టును ఆశ్రయిస్తున్నట్లు తెలిసింది. కార్యక్రమంలో కలమల్ల ఎస్ఐ సంజీవరెడ్డి, ఎర్రగుంట్ల ఎస్ఐ కృష్ణంరాజు నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

క్రైం కార్నర్



మృతి చెందిన గాజీ

ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి

ముద్దనూరు : కడప-తాడిపత్రి ప్రధాన రహదారిలోని చెన్నారెడ్డిపల్లె సమీపం వద్ద ఉన్న ఇటుకల ఫ్యాక్టరీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న హసనూరు గాజీ (34) ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ కింద పడి మృతి చెందినట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన హసనూరు గాజీ చెన్నారెడ్డి పల్లె సమీపంలో ఉన్న ఇటుకల ఫ్యాక్టరీలో ట్రాక్టర్ డ్రైవర్, ఇటుకలు తయారీ పనులు చేస్తున్నాడు. జీవనో పాధి కోసం 2నెలల క్రితం భార్య, బిడ్డలతో ఇక్కడికి వచ్చారు. సోమవారం ఇటుకల తయారీ కోసం ట్రాక్టర్‌తో మట్టిని కలుపుతుండగా ప్రమా దవశాత్తూ అదుపు తప్పి బోల్తా పడడంతో దాని కిందపడి మృతి చెందాడు. మృతునికి ముగ్గురు పిల్లలు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మురుగు నీటితో అవస్థలు

విద్యార్థులు, ఉపాధ్యాయులకు తప్పనితిప్పలు

ప్రజాశక్తి - ముద్దనూరు

గాంధీ జయంతిని పురస్కరించుకుని పట్టణాలు, గ్రామాల్లోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. అధికారులు ఆ దిశగా అడుగులు వేయకపోవడంతో అపరిశుభ్రత తాండవిస్తూ.. పరిశుభ్రత లోపించింది. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల దారిలోని మురుగు కాల్వలో నీరు పొంగిపొర్లుతూ రోడ్డుపై పారుతోంది. కాలనీ వాసులు, అంగన్వాడీ కేంద్రానికి వెళ్లే పిల్లలు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై పారుతున్న, నిలిచిన మురుగునీరు దుర్వాసన భరించలేకున్నామని వాపోతున్నారు. దోమల బెడద ఎక్కువై దోమ కాటుకు గురవుతున్నామని స్థానికులు హడలిపోతున్నారు. మురుగునీరులో నడుస్తూ విద్యార్థులు కిందపడుతున్నట్లు స్థానికులు తెలిపారు. మురుగునీరు పాఠశాల మైదానంలోకి చేరుతుండడంతో ఆటలు ఆదుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై నిల్వ ఉన్న, పారుతున్న మురుగునీరు తొలగించి దోమల బెడద నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు పాఠశాల గేటు ముందు నుండి మైదానంలోకి పోతున్నాయి. సమస్యను పరిష్కరించాలని పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రధానోపాధ్యాయులు రాజబాబు చెప్పారు.



రోడ్డుపై నిలిచిన మురుగు నీరు, పాఠశాలలోకి వస్తున్న మురుగు నీరు

ఫ్యాక్షన్ నష్టాలపై అవగాహన కల్పించాలి : ఎస్‌పి



ముద్దనూరు : సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

ప్రజాశక్తి - ముద్దనూరు

ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేకదృష్టి పెట్టి, దానివల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ ఆదేశించారు. స్థానిక అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్‌ను సోమవారం ఎస్‌పి తనిఖీ చేశారు. రికార్డులు, స్టేషన్ ఆవరణలోని పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఫిర్యాదుదారుల పట్ల స్నేహ పూర్వకంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు కేసులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించాలని ఎస్‌పి సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డిఎస్‌పి నాగరాజు, సిఐ నరేష్‌బాబు, ఎస్ఐ చంద్రమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

సింహాద్రిపురం : జిల్లాలో నాటుసారా, అక్రమ మద్యం నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో నాటుసారా, అక్రమ మద్యం నివారణకు పోలీసులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్మెంట్ బ్యూరో అధికారుల సమన్వయంతో దాడులు నిర్వహిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు, వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముందుగా దిశ రిసెప్షన్ కౌంటర్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిఎస్‌పి వినోద్ కుమార్, రూరల్ సిఐ బాల మద్దిలేటి, ఎస్ఐ రోషన్ పాల్గొన్నారు.

చేనేత రంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

చేనేత రంగాన్ని, చేనేత కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరనాల శివనారాయణ తెలిపారు. సోమవారం గాంధీజీ జయంతిని పురస్కరించుకొని పాలకులకు చేనేత రంగాన్ని కాపాడాలని గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శివనారాయణ మాట్లాడుతూ అగ్గిపెట్టెలో చీరను నేసిన చరిత్ర చేనేతలదన్నారు. దేశంలో వ్యవసాయం తర్వాత పెద్ద పరిశ్రమ చేనేత రంగమన్నారు. నేడు చేనేత రంగం కుదేలవుతోందని, దీనికి కారణం పాలకుల నిర్లక్ష్యమేనని విమర్శించారు. సమస్యలపై గాంధీ స్ఫూర్తితో చేనేతలందరం ఐక్యమవుదామని, హక్కుల కోసం పోరుబాటలో నడుద్దామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు బడిగింజల కొండయ్య, పళ్ళ లక్ష్మీనారాయణ, గౌరిగి కృష్ణశంకర్ పాల్గొన్నారు.

మత సామరస్యాన్ని కాపాడుకుందాం : డివైఎఫ్ఐ

స్వాతంత్ర్య పోరాటంలో జాతిని ఏకం చేసి పోరాడిన మహాత్మా గాంధీ స్ఫూర్తితో కడప ఉక్కును సాధించుకుందాం.. మత సామరస్యాన్ని కాపాడుకుందాం.. విభజన హామీల అమలయ్యేందుకు పోరు సాగిద్దాం.. ఉద్యోగాల కల్పన కోసం పోరాడదామని డివైఎఫ్ఐ జమ్మలమడుగు పట్టణ కార్యదర్శి ఎన్.తులసిశ్వర్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం గాంధీజీ జయంతి పురస్కరించుకొని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు హాజీ, దాసు, శివశంకర్ పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న చేనేత నాయకులు

తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, దేశానికి మంచి పేరు తేవాలని పురపాలక చైర్మన్ వల్లపు వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప పేర్కొన్నారు. స్థానిక ఎస్సీ వసతి గృహంలో జున్నపాల వరహాల్ వినోద్‌కుమార్ చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైఎంసిఎ హైదరాబాద్ సంస్థ, జున్నపాల బాల స్వామి ఫౌండర్ మేనేజింగ్ సమక్షంలో 300 మంది విద్యార్థులకు దుస్తులను వితరణ చేశారు. ముఖ్య అతిథులుగా వారు మాట్లాడుతూ సేవా దృక్పథం అనేది ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. ముఖ్యంగా ఈ ట్రస్టు ద్వారా హాస్టల్లో చదువుకునే పేద విద్యా ర్థులకు దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేశారని తెలిపారు. ముందుగా గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్, డేవిడ్, సిద్దయ్య, ఎఎస్ డబ్ల్యూ రామాంజనేయులు, వార్డెన్ విక్టర్, ప్రసాద్, గణేష్ బాబు, కడప జీవన్ కాలేజ్ డైరెక్టర్ హైజాక్ రాజారత్నం, హైజాక్ పద్మాకర్, నల్ల శ్రీనివాసులు ఉన్నారు.



విద్యార్థులకు దుస్తులు అందిస్తున్న చైర్మన్లు, బాలస్వామి

రాక్షస పాలనను అంతమొందిద్దాం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందిద్దామని టిడిపి పులివెందుల నియోజకవర్గ పరిశీలకులు బుగ్గయ్య చౌదరి తెలిపారు. తన అక్రమ అరెస్టుకు నిరసనగా రాజమండ్రి సెంటర్ జైల్లో చంద్రబాబు, ఢిల్లీలో లోకేష్ బాబు సోమవారం గాంధీ జయంతి సందర్భంగా చేస్తున్న రిలే నిరాహారదీక్షకు మద్దతుగా బిటెక్ రవి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయం వద్ద నియోజక వర్గ సీనియర్ నాయకులు యువ నాయకులు, మహిళ కార్యకర్తలు, మండల నాయకులు, కార్యకర్తలు దాదాపు రెండు వందల మందితో భారీ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి, నియోజక వర్గ ఇన్‌ఛార్జి బిటెక్ రవి, ఆయన తనయుడు మారెడ్డి రామిరెడ్డి, తూగుట్ల రాఘవరెడ్డి, తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, సింహాద్రిపురం సీనియర్ నాయకులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, జిల్లా కార్యదర్శి అమర్, పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జ మైసూరారెడ్డి, లింగాల మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి, వేంపల్లి కన్వీనర్ బాలసోమిరెడ్డి, పలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో జమ్మలమడుగు పాతబస్టాండ్‌లో సోమవారం రిలే దీక్షలను ప్రారంభించారు. అంతకుముందు భూపేష్‌రెడ్డి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. భూపేష్‌రెడ్డి తల్లి చదిపిరాళ్ళ సరస్వతితోపాటు నియోజకవర్గంలోని మహిళలు దీక్షలో కూర్చున్నారు. గాంధీ విగ్రహం నుంచి రిలే దీక్ష వరకు ర్యాలీగా వచ్చారు. కార్యక్రమంలో పార్టీ మహిళలు, మాజీ ఎమ్మెల్సీలు నారాయణ రెడ్డి, శివనాథరెడ్డి, పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి మల్లెల లక్ష్మీప్రసన్న, కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు సుధారాణి, నియోజవర్గం మహిళా అధ్యక్షురాలు సిఎం ఇందిరమ్మ, కొండాపురం మండలం మహిళా అధ్యక్షురాలు చామల పద్మజ, భాగ్యమ్మ, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, శ్రీనివాసులు, మల్లికార్జున పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

బాల్యవివాహాన్ని అడ్డుకొని బాధితులకు కౌన్సెలింగ్ ఇచ్చామని జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ కౌన్సిలర్ జి.మహేష్ తెలిపారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని కన్నెల్లూరు గ్రామంలో 16 సంవత్సరాల అమ్మాయికి బాల్య వివాహం జరుగుతుందని అందిన సమాచారం మేరకు సిడిపిఒ రాజేశ్వరిదేవి, సూపర్‌వైజర్ గౌసియా బి, సంబంధిత మహిళా పోలీస్ కె.మాబుచాన్ అమ్మాయి, అబ్బాయి ఇంటి వద్దకెళ్లారు. వారికి, వారి తల్లిదండ్రులకు బాల్య వివాహ చట్టం గురించి, బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే నష్టాల గురించి కౌన్సెలింగ్ ఇచ్చారు. వివాహాన్ని నిలిపేశారు. అనంతరం ఎస్ఐ సుబ్బరావుతో కలిసి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

గాంధీ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి : కలెక్టర్



ప్రొద్దుటూరు : గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

ప్రజాశక్తి - కడప

అహింస, శాంతి, స్నేహ భావాలు మానవత్వాన్ని పరిమళింపజేస్తాయని, ప్రపంచానికే ఆదర్శవంతమైన గాంధీ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ స్పందన హాలులో డిఆర్ఒ గంగాధర్ గౌడ్ అధ్యక్షతన నిర్వమించిన మహాత్మాగాంధీ జయంతి వేడుకలకు కలెక్టర్‌తో పాటు జెసి గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..** కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై విష్ణు ప్రీతమ్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ గాంధీ గారు ఒక గొప్ప సత్యాగ్రహి, అహింస వాది అని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చీకటి చార్లెస్, మామిళ్ళ బాబు,పాలగిరి శివ, శ్యామలాదేవి, లావణ్య, సుబ్బారెడ్డి, కొపూరి శ్రీనివాసులు, పారుకు, సిద్ధా పాల్గొన్నారు. **ఆర్ట్స్ కళాశాలలో..** ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విభాగం వారు మహాత్మా గాంధీ 154 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ గారు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి. శివరామకృష్ణ, డాక్టర్ అంకాల నాగరాజు, డాక్టర్ సావిత్రి, ఇతర అధ్యాపకులు, డాక్టర్ జి.రవి శేఖర్, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ సుందరేశ్వర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వైసిపి జిల్లా కార్యాలయంలో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ చిత్రపటానికి ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, వైసిపి జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ సురేష్ బాబు, జడ్‌పి చైర్మన్ అమర్నాథ్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. **పోరుమామిళ్ల టౌన్ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బుడిగి శ్రీను, మహబూబ్ బాషా, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సలీం, ముజాహిద్, సోహెల్, ఫర్మాన పాల్గొన్నారు. **చెన్నూరు :** స్థానిక ఎంపిపి కార్యాలయంలో మహాత్మా గాంధీ లాల్, బహుదూర్ శాస్త్రి చిత్ర పటాలకు వైసిపి మండల కన్వీనర్ జి.ఎన్. భాస్కర్‌రెడ్డి, ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్ పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కుమార్‌రెడ్డి, చంద్రారెడ్డి, ఎంపిటిసిలు సాధిక్, చంద్ర, శాస్త్రి పాల్గొన్నారు. **కలసపాడు :** తంబళ్లపల్లి గ్రామపంచాయతీలో గాంధీ జయంతి వేడుకలను ఎంపిటిసి కొండా దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఒ.సంజయ్ రాజు, పంచాయతీ సెక్రటరీ పాండురంగ చారి, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ వినోద్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. బికోడూరులో ఘనంగా గాంధీ జయంతి ఉత్సవాలు. **బి. కోడూరు :** స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో అధికారులు గాంధీజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ , తహశీల్దార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** పట్టణంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సబ్‌జైల్లో సూపరింటెండెంట్ అయ్యావారాడ్డి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలేసి నివాళులు అర్పించారు, ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ హాజరయ్యారు. ఖైదీలకు పండ్లు అందించారు. కార్యక్రమంలో క్లర్కు తోటంశెట్టి నరసింహ, తోటంశెట్టి హరికృష్ణ రాయల్, జైల్ సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన గాంధీజీ జయంతి వేడుకల్లో పురపాలక ఇంచార్జ్ వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ పాల్గొన్నారు. మార్కెట్ యార్డులో చైర్మన్ చిన్నప్ప ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. **ముద్దనూరు :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ముద్దనూరు సర్పంచ్ బోనం సరళ, ఎంపిటిసి జెడి ఇంద్రాణి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గోపాల క్రిష్ణయ్య, పకీరప్ప, సుబ్బయ్య, సూర్యమునిరెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, వెంకట్, కార్యకర్తలు, ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. **ఖాజీపేట :** స్థానిక బస్టాండ్ కూడలిలో గాంధీ జయంతి సందర్భంగా ప్రజాసంఘాలు, ఆర్య వైశ్య సంఘం నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక బస్టాండ్ కూడలిలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పత్తూరు ఉప సర్పంచ్ ముత్తూరు రమణ, త్రిపురవరం హరినాథ్‌రెడ్డి, జెండాల మహబూబ్ బాషా, వీరయ్య, నాయకులు పాల్గొన్నారు.



ఖాజీపేట : గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

చాపాడు : మైదుకూరు అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమం సందర్భంగా శ్రమదానంలో భాగంగా కోర్టు ఆవరణ శుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, మైదుకూరు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పసుపులేటి వీర వరప్రసాద్, కోర్టు సూపర్‌ంటెండెంట్ ఇన్‌ఛార్జి గంగమ్మ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పివి నారాయణరెడ్డి, న్యాయవాదులు మూలే నాగిరెడ్డి, ఆవుల వెంకటరమణ, బాలవెంకటయ్య, పోలుదాసు దేవేంద్రకుమార్ పాల్గొన్నారు. **ఆర్యవైశ్య కమిటీ ఆధ్వర్యంలో..** మైదుకూరు ఆర్యవైశ్య కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిశాలలో గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. **దువ్వూరు :** ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి కానాల జయచంద్రారెడ్డి, ఎంపిడిఒ జగదీశ్వర్‌రెడ్డి గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎఐ నాగేంద్రబాబ ఇఒపిఆర్‌డి శివప్రసాద్, ఎపిఒ రామచంద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు **చక్రాయపేట :** జిల్లాలో ప్రసిద్ధి చెందిన గండి వీరాంజనేయ స్వామి కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు గండి దేవస్థాన సహాయ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి ఆదేశాల మేరకు ఆ కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **చాపాడు :** జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగించాలని ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు తెలిపారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా భద్రపల్లి సచివాలయంలో గాంధీజీ చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ భర్త గుత్తినారాయణ యాదవ్, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ అడుగుజాడల్లో నేటి యువత నడవాలని హెచ్ఆర్‌పిసి రాష్ట్ర అధ్యక్షుడు గౌతమబోయిన గురుమూర్తి యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ప్రముఖ న్యాయవాది రామ్మోహన్ కార్యాలయంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ భాస్కర్‌బాబు, ఉభయ రాష్ట్రాల లీగల్‌సెల్ చైర్మన్ శివనారాయణ, తాలూకా ఎస్సి సెల్ చైర్మన్ ఓబులేసు, డాక్టర్ ఈశ్వరయ్య, వెంకటరమణ, ఇస్మాయిల్, న్యాయవాది రామ్మోహన్ పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జాతిపితకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు తుంగ వెంకటరామిరెడ్డి, నాగిరెడ్డి, శివ, వైసిపి నాయకులు శ్రీధర్‌రెడ్డి, ప్రశాంత్, చిన్నసేర్, షాహిద్, మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్, ఆర్ఒ గంగిరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మధుకుమార్ పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** మండలంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. పోలీస్‌స్టేషన్లో ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, ఎస్ఐ రోషన్.. మార్కెట్ యార్డ్ కార్యాలయంలో చైర్మన్ వెన్నపూస రామమోహన్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** స్థానిక మైదుకూరు రోడ్డులోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తరుణేందు శేఖర్, ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** అహింసను ఆయుధంగా మలచి స్వాతంత్ర్యం తెచ్చిన ధీశాలి మహాత్మాగాంధీ అని పలువురు కొనియాడారు. గాంధీ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక పురపాలక సంఘం సమీపంలోని గాంధీ పార్కులోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, కవి జింకా సుబ్రహ్మణ్యం, భాషోపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య, కోశాధికారి బొగా గంగాధర్, ఉపాధ్యక్షులు సాయికుమార్, జింకా శేఖర్, ఓబులేసి వారాది మధు, గండికోట బాబా, మాధవరెడ్డి పాల్గొన్నారు.



సింహాద్రిపురం : మార్కెట్ యార్డ్‌లో నివాళులర్పిస్తున్న రామమోహన్‌రెడ్డి